4 నెలలు.. 20 శాతం పనులు..
నత్తనడకన మోడల్ కారిడార్

- హబ్సిగూడ నుంచి ఉప్పల్–నాగోల్ బ్రిడ్జి వరకు..
- రూ.15 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభం
- అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి..
- పనుల్లో నిర్లక్ష్యంపై వాహనదారుల ఆగ్రహం


ఉప్పల్ మినీ శిల్పారామం రోడ్డు వద్ద ప్రారంభించిన కారిడార్ పనులు

ఉప్పల్: విదేశీ తరహా రహదారుల అభివృద్ధికి ఉపక్రమించిన జీహెచ్ఎంసీ.. మోడల్ కారిడార్ పనులపై నాలుగు నెలలుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. దీంతో ఆ పనులు కాస్తా నత్తనడకన సాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమా.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అనే అంశాలు పక్కన పెడితే నగర ప్రజలకు ఎదురు చూపులే దిక్కవుతున్నాయి. ఎంతో ఉత్సాహంగా కారిడార్ పనులు ప్రారంభించిన ఉప్పల్ సర్కిల్ జీహెచ్ఎంసీ అధికారుల పనితీరు ఆరంభ శూరత్వమే అని తేలిపోయింది. అభివృద్ధి చెందిన దేశాల తరహాలో నగరంలో మోడల్ కారిడార్‌లకు జీహెచ్ఎంసీ శ్రీకారం చుట్టింది. అందుకు పైలెట్ ప్రాజెక్టుగా రూ.15 కోట్ల అంచనా వ్యయంతో హబ్సిగూడ నుంచి ఉప్పల్–నాగోల్ బ్రిడ్జి వరకు దాదాపుగా 12 కిలో మీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా కారిడార్ నిర్మించడానికి గతేడాది డిసెంబర్ 23న జీహెచ్ఎంసీ అధికారులు పనులు ప్రారంభించారు. ఆరంభంలోనే చకాచకా పనులు ప్రారంభించి కొంతకాలం పాటు పనులను నిలిపేశారు. ఈ పనులు ఒక్క అడుగు ముందుకు నాలుగు అడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతున్నాయి. నాలుగు నెలలు గడుస్తున్నా కేవలం 20 శాతం పనులు కూడా పూర్తికాకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌పాత్‌లు, సైకిల్ ట్రాక్‌లు, సర్వీస్ రోడ్డు, గ్రీనరీని రోడ్డుకు ఇరువైపులా అభివృద్ధి చేయాల్సి ఉంది.

మరో రెండు నెలల్లో పూర్తి చేస్తాం

మోడల్ కారిడార్ నిర్మాణ పనులు నత్తనడకన ఈఈ నాగేందర్‌ను వివరణ కోరగా కొంత వరకు ఆలస్యమైన మాట వాస్తవమే కానీ సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తాం. రహదారి కావడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. - నాగేందర్, ఈఈ

సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

- అల్వాల్ మండల విద్యార్థి అభిజిత్‌కు 9.8
- మల్కాజిగిరి మండల విద్యార్థి సాయితనుష్‌కు 9.7
- ఇంగ్లిష్ మీడియంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు


అల్వాల్‌కు చెందిన అభిజిత్ (9.8)


మల్కాజిగిరికి చెందిన సాయితనుష్ (9.7)

మల్కాజిగిరి/అల్వాల్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మల్కాజిగిరి మండల పరిధిలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల నుంచి తెలుగు మీడియంలో 119 మంది విద్యార్థులకు 72 మంది, ఇంగ్లిష్ మీడియంలో 194 మందికి 153 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మల్కాజిగిరికి చెందిన సాయి తనుష్ 9.7, మనోజ్ 9.2, మౌలాలి బాలికల పాఠశాలకు చెందిన డి.సింధుశ్రీ, మహేశ్వరి 9.3, బాలికల పాఠశాల మల్కాజిగిరికి చెందిన సాయిసుధ 9 జీపీఏ సాధించారు. మల్కాజిగిరి మండల పరిధిలో బాలికల పాఠశాల మల్కాజిగిరి 78 శాతం ఉత్తీర్ణతతో మొదటి స్థానం, మౌలాలి ఉర్దూ పాఠశాల 53 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచాయి.

అల్వాల్ మండల పరిధిలో..

అల్వాల్ మండల పరిధిలోని ఆరు ప్రభుత్వ పాఠశాలల నుంచి తెలుగు మీడియంలో 96 మందికి 61 మంది, ఇంగ్లిష్ మీడియంలో 153 మందికి 129 మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లా పరిషత్ హైస్కూల్ కౌకూర్‌కు చెందిన వైష్ణవి 9.3, సాయికీర్తన 9.2, జిల్లా పరిషత్ హైస్కూల్ యాప్రాల్‌కు చెందిన లావణ్య 9.3, యువతేజ 9.2, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల అల్వాల్‌కు చెందిన అభిజిత్ 9.8, జిల్లా పరిషత్ హైస్కూల్ మచ్చబొల్లారం ప్రాంతానికి చెందిన వెంకటేశ్వరి 9.2, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల అల్వాల్‌కు చెందిన నేహా 9.2 జీపీఏ సాధించారు. అల్వాల్ మండల పరిధిలో జిల్లా పరిషత్ హైస్కూల్ 91 శాతం ఉత్తీర్ణతతో మొదటి స్థానం, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 48 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచాయి.

ఉప్పల్ పాఠశాలలో 60 శాతం ఉత్తీర్ణత


శ్యాంకుమార్ (9.7)


యజ్ఞేష్ (9.5)


వై.శిరీషా (9.2)

ఉప్పల్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉప్పల్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటుకున్నారు. 121 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. శ్యాంకుమార్ 9.7 జీపీఏ సాధించగా యజ్ఞేష్ 9.5, రేఖ 9.0, నిషా 9.0 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో..

చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో 62 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 48 విద్యార్థులు ఉత్తీర్ణులై 77.42 ఉత్తీర్ణత శాతాన్ని సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ తెలిపారు. విద్యార్థిని వై. శిరీషా 9.2, వి.తేజస్విని, వై. మౌనిక, ప్రసన్న 9.0 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

85శాతం ఉత్తీర్ణత

- కాప్రా జెడ్పీ స్కూల్‌లో అమ్మాయిలదే హవా
- బాలికలు 63, బాలురు 49 మంది ఉత్తీర్ణత
- గతేడాదికంటే పెరిగిన ఉత్తీర్ణత శాతం
- 9 జీపీఏకిపైగా మరో 11 మంది విద్యార్థులు


మదిహా బేగం, 10 జీపీఏ


భవానీశంకర్, 9.8 జీపీఏ


హన్సిక 9.7

కాప్రా: పదో తరగతి వార్షిక ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో కాప్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మాయిలు తమ సత్తా చాటారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన పదో తరగతి పరీక్షలకు కాప్రా జెడ్పీ స్కూల్ విద్యార్థులు 132 మంది హాజరుకాగా.. 112 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 49 మంది కాగా.. 63 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించి తమ హవా కొనసాగించారు. ఈ స్కూల్‌లో విద్యార్థిని మదిహా బేగం 10 జీపీఏ సాధించి టాపర్‌గా నిలిచింది. మరో 11 మంది విద్యార్థులు 9కి పైగా జీపీఏ సాధించారు. భవానీశంకర్ 9.8, హన్సిక 9.7, హరీష్ 9.2, ఉమామహేశ్వరి, అశ్విని, బాలసుజాత, సంధ్యారాణి, దుర్గా ప్రసన్న, కార్తీక్, మణికంఠ 9 జీపీఏ సాధించారు. కాప్రా జెడ్పీ స్కూల్‌లో గతేడాది కంటే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగింది. గతేడాది 75శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. ఈ ఏడాది 85శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

సెయింట్ జాన్స్ విద్యార్థుల ప్రతిభ


కె.స్నేహ(10)


రేగుల వర్షిత(10)


గాయత్రి(9.8)


హర్షిత(9.8)

రామంతాపూర్: భరత్‌నగర్‌లోని సెయింట్ జాన్ స్కూల్ విద్యార్థులు పదిలో సత్తాచాటారు. కె.స్నేహ10/10, ఎం.హర్షిత 9.8, గాయత్రి 9.8, స్నేహ 9.7, భరత్ 9.7, మైత్రి 9.7, వర్ష 9.7 జీపీఏలో ఉత్తీర్ణులయ్యారు. స్కూల్ చైర్మన్ సూరం రాంరెడ్డి విద్యార్థులను అభినందించారు.

సాయిరాం కాన్వెంట్‌లో..

రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లోని సాయిరాం కాన్వెంట్ స్కూల్ రేగుల వర్షిత 10/10 జీపీఏ సాధించి ఉత్తీర్ణులయ్యారు.

సత్తాచాటిన కుషాయిగూడ విద్యార్థులు


షాహీనబేగం (9.2)


అరుసుమిల్లి శ్రీజ(10)


జి.కీర్తివర్ష (9.7)

కుషాయిగూడ: పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కుషాయిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 161 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 114 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో జి.కీర్తివర్ష 9.7 జీపీఏతో మొదటి స్థానంలో నిలిచింది. చర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 46 మంది విద్యార్థులకు గాను 33 మంది ఉత్తీర్ణత సాధించి 71 శాతం ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారు. వారిలో షాహీనాబేగం 9.2 జీపీఏతో మొదటి స్థానంలో నిలిచింది. హెచ్‌బీకాలనీ, ఇందిరానగర్ కాలనీలోని కాకతీయ టెక్నో స్కూల్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల డైరెక్టర్లు పి. వెంకటేశ్వరరావు, పి.శైలజ తెలిపారు. 10 జీపీఏ సాధించిన అరుసుమిల్లి శ్రీజను వారు ఘనంగా సత్కరించారు.

ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ


వంశీవర్ధన్


రాహుల్


రాజ్ కుమార్

రామంతాపూర్: ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల నుంచి మొత్తం 92 మంది విద్యార్థులు 10 పరీక్షలకు హాజరవగా అందులో 78 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియం నుంచి 29 మంది విద్యార్థులు హాజరు కాగా 21 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎస్.వంశీవర్ధన్ 9.7, రాహుల్ రాజ్ 9.3, రాజ్‌కుమార్ 9.3 పాయింట్లు సాధించి ఉత్తీర్ణులయ్యారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సాంబయ్య అభినందించారు.

క్లుప్తంగా...

పీఎం రిలీఫ్ ఫండ్‌కు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి



రామంతాపూర్: రామంతాపూర్ నివాసి రాజ్‌కుమార్ కొంతకాలంగా కిడ్నీల వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయనకు అవసరమయ్యే కిడ్నీ మార్పిడి చికిత్స కోసం ప్రైమినిస్టర్ నేషనల్ రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.3 లక్షల చెక్కును బీజేపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

విశ్వకర్మ సభను విజయవంతం చేద్దాం



రామంతాపూర్: మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో ఈనెల 15వ తేదీన నిర్వహించే ప్రధానమంత్రి విశ్వకర్మ కౌషల్ సమ్మాన్ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ కోరారు. బుధవారం బీజేపీ క్యాంపు కార్యాయలంలో ఓబీసీ విశ్వకర్మ తెలంగాణ సెల్ అధ్యక్షుడు పూసల బ్రహ్మచారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని ఓబీసీలందరికీ శిక్షణ ఉపాధి స్వయం ఉపాధికి ఆర్థిక సహాయం అందిస్తూ వారి ప్రగతికి తోడ్పడుతోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌చారి, బలవంతచారి, బ్రహ్మచారి, భాస్కరాచారి, వెంకటేష్ చారి, ప్రభాకర్‌చారి, ఎల్లాచారి తదితరులు పాల్గొన్నారు.

రుణాలు ఇప్పిస్తానని మహిళ మోసం


మాట్లాడుతున్న బాధితులు

గౌతంనగర్: బ్యాంక్ నుంచి రుణాలు తీసుకునేందుకు ఎలాంటి అర్హత లేకుండా తమ ఫౌండేషన్ ద్వారా రుణాలు ఇప్పిస్తానని మోసం చేసింది ఓ మహిళ. ఈ విషయమై బుధవారం పలువురు బాధిత మహిళలు విలేకరులతో పలు అంశాలను వివరించారు. హన్మంకొండ జిల్లా పరకాలకు చెందిన క్రాంతి జ్యోతి ఫౌండేషన్ నిర్వాహకులు రజిని రుద్రమ ఒక్కొక్కరి నుంచి రూ.18 వేల నుంచి రూ.20 వేల వరకు సుమారు రూ.7 లక్షలు వసూలు చేసింది. తాను ఇప్పించే రుణాలతో (ఎంఎస్ఎంఈ) అకుర పరిశ్రమలకు రుణాలు ఉపయోగపడతాయని నమ్మించి సుమారు 35 మంది వద్ద డబ్బులు తీసుకుందన్నారు. రుణాలు ఇప్పించమంటే తమకు అందుబాటులోకి రావడంతో లేదని వారు వాపోయారు. ఈ విషయమై పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామని, నిరుపేద కుటుంబాలకు చెందిన తమకు న్యాయం చేయాలని వారు కోరారు. బాధితులు మంజుల, స్వేత, ఆనంద్, భారతి తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంక హామీలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేరుస్తాం

- అధికారంలోకి రాగానే అమలు పరుస్తాం
- సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్


సమావేశంలో డీసీసీ జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ తదితరులు

సాక్షి, మేడ్చల్ జిల్లా: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూరేలా యువ సంఘర్షణ సభలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చి 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు పరుస్తామని మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ తెలిపారు. బుధవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో ప్రాణాలర్పించిన యువతను ఉద్యమ అమరవీరులుగా గుర్తించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు తల్లితండ్రులు లేదా భార్యకు రూ.25 వేల నెలవారీ అమరవీరుల గౌరవ పెన్షన్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను ఎత్తివేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు తెలిపారు. మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేస్తామన్నారు. ప్రతి ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబర్ 17లోపు నియామకాలు పూర్తి చేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతినెలా రూ.4 వేలు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని తెలిపారు. ప్రత్యేక చట్టంతో టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి యూపీఎస్సీ తరహాలో పునరుద్ధరిస్తామన్నారు. ప్రియాంక గాంధీ హైదరాబాద్ సభలో ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ భుజస్కందాలపై వేసుకుంటుందన్నారు. మీడియా సమావేశంలో టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, శివారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భూపతిరెడ్డి, హుస్సేన్, సంతోష్ రెడ్డి, చంద్రశేఖర్, మేరీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం


జయ(ఫైల్)

మల్కాజిగిరి: వివాహిత అదృశ్యమైన ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ వెంకట్‌రెడ్డి వివరాల ప్రకారం.. ఇందిరానెహ్రూనగర్‌కు చెందిన శ్రీనునాయక్, జయ(23) భార్యాభర్తలు. ఈ నెల 9వ తేదీ భార్యాభర్తలిద్దరూ కుటుంబసమస్యలపై గొడవపడ్డారు. కొద్ది సేపటి తర్వాత జయ ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఈ ఘటనపై బుధవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి అదృశ్యం


యశ్వంత్(ఫైల్)

అల్వాల్: ఇంటర్ విద్యార్థి అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. డిఫెన్స్ కాలనీలో నివాసముండే తోటపల్లి దేవమణి కుమారుడు తోటపల్లి యశ్వంత్ (18) ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. కుటుంబ సభ్యులు బుధవారం నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. బయకు వెళ్లిన సమయంలో హాల్ టికెట్ తీసుకొని వెళ్లాడని పోలీసులకు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఉద్యమకారుల సంక్షేమానికి బోర్డు ఏర్పాటు చేయాలి



అల్వాల్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఓల్డ్ అల్వాల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరం కోసం సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం కోసం ఈ వినతి పత్రం అందజేశామన్నారు. దాదాపు 1200 మంది వరకు బలిదానాలు చేసుకున్నారని, తమ భవిష్యత్తు కుటుంబాల గురించి ఆలోచించకుండా ఉద్యమం చేశామన్నారు. కానీ వారికి గుర్తుంపు లేకుండా ఆత్మగౌరవం లేకుండా జీవనోపాధి కరువై జీవిస్తున్నారని ఉద్యమకారుల సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సంగమేశ్వర్, కాశీనాథ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

త్రివేణి విద్యార్థుల ప్రతిభ

అల్వాల్: పదిలో అల్వాల్ లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులు సాధించారు. 10జీపీఏ సాధించిన మల్లె మాదిరి మేఘావిని, ఆర్ది వర్షతో పాటు ఇతర విద్యార్థులను లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కె.సదానంద్, ప్రిన్సిపాల్ జ్యోతి అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ సామ్యూల్, అధ్యపక బృందం తదితరులు పాల్గొన్నారు.

భాష్యం విద్యార్థుల సత్తా

గౌతంనగర్: 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మల్కాజిగిరి భాష్యం విద్యార్థులు సత్తా చాటారు. ఆరుగురు 10/10 జీపీఏ, 11 మంది 9.8 జీపీఏ, 58 మంది 9 జీపీఏతో 100 శాతం పాస్ అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ కోమలి తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను భాష్యం విద్యా సంస్థల సీఈఓ చైతన్య, జోనల్ ఇన్‌చార్జి మార్కండేయులు అభినందించారు.

అల్వాల్ త్రివేణి విద్యార్థులు ప్రతిభ

అల్వాల్: 10వ తరగతి ఫలితాల్లో అల్వాల్ త్రివేణి విద్యార్థులు ప్రతిభ చాటారు. 10కి10 జీపీఏ ఇద్దరు, 9.7 జీపీఏలో ఒక విద్యార్థి, 9.0 జీపీఏతో 10 మంది విద్యార్థులు, మ్యాథ్స్ ఏ గ్రేడులలో ఏడుగురు, సైన్స్‌లో ఏ గ్రేడులో 16 మంది, సోషల్ ఏ గ్రేడులో 14 మంది ప్రతిభ కనబర్చారు. రాష్ట్రవ్యాప్తంగా 9 మంది విద్యార్థులు ఏ గ్రేడ్ సాధించి రాష్ట్రంలోనే నంబర్–1గా నిలిచిందన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను బుధవారం పాఠశాలలో అభినందించారన్నారు.

ఫలితాల్లో మెరుగైన ప్రతిభ

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో 92శాతం ఉత్తీర్ణత సాధించి సత్తాచాటారు. జోయా తరుమ్ 9.5, వై.వనజ 9.3, వై.అంజలి 9.3, బి.శిరీష 9.2, ఆర్.పూజ 9.2, ఎస్.శిరీష 9.2 జీపీఏ సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ తెలిపారు.

విజయరత్న జయకేతనం...

పదిలో విజయరత్న పాఠశాల విద్యార్థులు సత్తాచాటారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. 10/10 జీపీఏ సాధించిన 43 మంది విద్యార్థులను, 9.8 జీపీఏ సాధించిన 35 మంది విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు కె.విజయసేనారెడ్డి, యం.నరేంద్రనాథ్, కే.శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

సత్తాచాటిన గ్రీన్‌ఫీల్డ్స్ విద్యార్థులు

పదో తరగతి ఫలితాల్లో గ్రీన్‌ఫీల్డ్స్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని స్కూల్ కరస్పాండెంట్ పీఎల్ఎన్ రెడ్డి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన కే.అక్షయ, పీ.దీక్షిత, ఆర్.పూజ, వి.హర్షిత, బి.శ్రీవైష్ణవిరెడ్డి, క్రాంతి, పి.వర్షిత, మణిప్రియ, పి.ప్రవల్లికను అభినందించారు.

భాష్యం విద్యార్థులకు అభినందనలు

భాష్యం ఉప్పల్ శాఖలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. 11 మంది విద్యార్థులు 10/10 జీపీఏ, 8 మంది 9.8 జీపీఏ, ఆరుగురు 9.7 జీపీఏను సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాములు అంకంరావు, స్వర్ణకుమారి అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం విద్యాసంస్థల యజమాన్యం